ఆకాశవాణి హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.07.2025 సమయం:12.30 గంటలు

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు బీహార్, పశ్చిమ బెంగాల్‌లను సందర్శిస్తారు. ఏడు వేల కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేస్తారు.
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు జైపూర్ లో పర్యటిస్తారు. దదియా గ్రామంలో జరిగే సహకార, ఉపాధి ఉత్సవంలో పాల్గొని ప్రసంగిస్తారు.
4. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో, టోక్యోలో జరిగిన పురుషుల డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జంట – చైనా జంట చేతిలో ఓడిపోయింది.

...................................................

**PM BIHAR-WB VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు బీహార్, పశ్చిమ బెంగాల్‌లను సందర్శిస్తారు. బీహార్ పర్యటన సందర్భంగా, ప్రధానమంత్రి మోతీహారిలో ఏడు వేల కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తారు. ఈ ప్రాజెక్టుల్లో రైల్వేలు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, మత్స్య, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక రంగాలకు సంబంధించినవి ఉన్నాయి. మోదీ దర్భంగాలో కొత్త సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్

ఇండియా (STPI), పాట్నాలో STPI అత్యాధునిక ఇంక్యుబేషన్ సౌకర్యాన్ని ప్రారంభిస్తారు. నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభిస్తారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన-జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద బీహార్‌లోని దాదాపు 61 వేల 500 స్వయం సహాయక బృందాలకు 400 కోట్ల రూపాయలను కూడా మోదీ విడుదల చేస్తారు.

**NSD**

**Prez :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేస్తారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే ఒక కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ ను ముందుకు నడిపించే నగరాల కృషిని గుర్తిస్తూ, భారతదేశంలోని పరిశుభ్రమైన నగరాలకు ఈ అవార్డ్ లను అందిస్తారు. ఈ సంవత్సరం, సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలు, ఐదు జనాభా విభాగాలలో మొదటి మూడు పరిశుభ్రమైన నగరాలతో సహా నాలుగు విభాగాలలో అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం మొత్తం 78 అవార్డులను ప్రదానం చేస్తున్నట్టు గృహనిర్మాణ ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**AMIT SHAH:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు జైపూర్ లో పర్యటిస్తారు. దదియా గ్రామంలో జరిగే సహకార, ఉపాధి ఉత్సవంలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన ఎనిమిది వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారు. వివిధ పథకాల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, చెక్కుల పంపిణీ తో పాటు సహకారానికి సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ పథకం కింద నిర్మించిన 24 గిడ్డంగులను , 64 మిల్లెట్ అవుట్‌లెట్ లను ప్రారంభిస్తారు.

**NSD**

**ASHWINI- CSC DIWAS**

దేశంలోని పది లక్షల మంది పౌరులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో శిక్షణ అందిస్తామని కేంద్ర సమాచార, సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. డిజిటల్ ఇండియా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా న్యూఢిల్లీలో నిర్వహించిన CSC దివస్ కార్యక్రమంలో మంత్రి ఈ ప్రకటన చేశారు.

**SB- అశ్విని వైష్ణవ్**

దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో డిజిటల్ ఇండియా ప్రయోజనాలను ప్రతి పౌరుడికి అందించడంలో కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు విజయం సాధించారని వైష్ణవ్ అన్నారు. దేశంలోని దాదాపు 90 శాతం గ్రామాలకు CSC చేరుకుందన్నారు. UPI చెల్లింపులు వీసా లావాదేవీలను అధిగమించాయని, ఇవి భారతదేశంలో టీ, కూరగాయల వ్యాపారులు డిజిటల్ చెల్లింపులను ఎలా ఉపయోగించవచ్చో ప్రపంచానికి చూపించారని మంత్రి చెప్పారు.

**NSD**

**Laddakh :**

భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన వైమానిక రక్షణ వ్యవస్థ "ఆకాశ్ ప్రైమ్" పరీక్షలు లద్దాఖ్ లో విజయవంతంగా నిర్వహించింది. వైమానిక రక్షణ దళం, రక్షణా పరిశోధనా సంస్థ సీనియర్ అధికారులతో కలిసి తూర్పు లద్దాఖ్‌లో 15,000 అడుగుల ఎత్తులో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ క్షిపణి 25 నుంచి 30 కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలుగుతుంది.

**NSD**

**BIHAR FREE ELECTRICITY :**

బీహార్ ప్రభుత్వం ఆగస్టు 1 నుండి 125 యూనిట్ల వరకు ప్రజలకు ఉచిత విద్యుత్తును పంపిణీ చేస్తామని ప్రకటించింది. రాష్ట్రంలోని మొత్తం ఒక కోటి 67 లక్షల కుటుంబాలకు దీని వల్ల ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తెలిపారు. కుటిర్ జ్యోతి యోజన అనే ఈ పథకం కింద - రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఖర్చును భరిస్తుందని, అత్యంత పేద

కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంలో తగిన మద్దతును అందిస్తుందని తెలిపింది. వచ్చే 3 సంవత్సరాలలో గృహ వినియోగదారుల అనుమతితో వారి ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని ప్రదేశాలలో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**NSD**

ఛంగూర్ బాబా మత మార్పిడి కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 14 ప్రాంగణాలలో సోదాలు నిర్వహించింది. ఉత్రౌలాలో 12, ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్, ముంబైలో 2 ప్రాంగణాలలో సోదాలు జరిపింది.

**NSD**

జమ్మూ  కాశ్మీర్ డివిజన్‌లలోని చాలా ప్రాంతాలలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేశారు. బాల్టాల్, పహల్గామ్ మార్గాల్లో భారీ వర్షాల దృష్ట్యా, ఈరోజు అమర్‌నాథ్ యాత్రను నిలిపివేయాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**NSD**

భారత్ - అమెరికాల మధ్య మధ్యంతర వాణిజ్యం కోసం జరుగుతున్న చర్చలు త్వరలో ముగుస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. అమెరికా, ఇండోనేషియా మధ్య వాణిజ్య ఒప్పందంలాగే అమెరికన్ కంపెనీలకు భారత మార్కెట్‌లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ట్రంప్ అన్నారు.

**NSD**

**REV. DAY BADMINTON - JAPAN OPEN**

జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో, ఈ ఉదయం టోక్యోలో జరిగిన పురుషుల డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జంట చిరాగ్ శెట్టి,  సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చైనా జంట వాంగ్ చాంగ్,

లియాంగ్ వీకెంగ్ చేతిలో 0-2 పాయింట్ల తేడాతో ఓడిపోయారు. ఇలా ఉండగా, పురుషుల సింగిల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్ జపాన్‌కు చెందిన కోడై నరోకా చేతిలో 0-2 పాయింట్ల తేడాతో ఓడిపోయారు.

కాగా, మహిళల సింగిల్స్ పోటీలో భారత క్రీడాకారిణి అనుపమ ఉపాధ్యాయ - చైనా షట్లర్ వాంగ్ జియితో తలపడనుంది. నిన్న, భారత ఒలింపిక్ పతక విజేత పివి సింధు, దక్షిణ కొరియాకు చెందిన సిమ్ యు-జిన్ చేతిలో 21-15, 21-14 పాయింట్ల తేడాతో ఓడిపోయింది.

**NSD**

## EARLY MAHA-NASHIK ACCIDENT

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కారు, మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు, ఒక చిన్నారి సహా ఏడుగురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. నాసిక్ జిల్లాలోని నాసిక్ - దిండోరి రోడ్డులోని ఒక నర్సరీ సమీపంలో నిన్న అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఏడుగురు వ్యక్తులతో వెళ్తున్న ఆల్టో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. రెండు వాహనాలు రోడ్డు పక్కన ఉన్న చిన్న కాలువలో పడిపోయాయని ప్రమాద సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స కోసం నాసిక్ జిల్లా ఆసుపత్రికి పంపినట్లు పోలీసులు నిర్ధారించారు.

**NSD**

**AKASHVANI** **CHIRAG JHA :: SUMIT**
**NEWS SERVICES DIVISION**
**ENGLISH - 1005 HRS** **17.07.2025**

THIS IS AKASHVANI
THE NEWS READ BY: **SHAGUN CHOPRA.**
**(SIGNATURE TUNE)**
**<><><>**

President Droupadi Murmu will confer the prestigious Swachh Survekshan 2024-25 Awards today in New Delhi. This event will felicitate the cleanest cities of urban

India, recognizing the tireless efforts of cities driving the Swachh Bharat Mission-Urban (SBM-U) forward. This year, the awards will be presented across four categories, including Super Swachh League Cities and top three clean cities in five population categories. Housing and Urban Affairs Ministry said, a total of 78 Awards will be presented this year.

**<><><>**

Union Home and Cooperation Minister Amit Shah will visit Jaipur in Rajasthan today. He will participate in the Sahkarita Evam Rojgaar Utsav to be held at Dadiya village near Jaipur. Mr Shah will also address a public meeting and hand over appointment letters to 8,000 youths selected for government jobs.

**<><><>**

The Indian Army has carried out a successful trials of the indigenously developed Air Defence System "Akash Prime" in Ladakh. The trial was conducted at an altitude of over 15,000 feet in eastern Ladakh. The two-day trial was carried out by the Army Air Defence along with senior officials of the Defence Research and Development Organisation . The Akash Prime system would form the third and fourth regiments of the Akash air Defence Systems in the Indian Army. Akash Prime comparatively is equipped with an indigenous active Radio Frequency seeker for improved accuracy. The missile can be deployed at heights up to 4,500 metres and can take down targets at a distance of around 25-30 km.

**<><><>**

Bihar Government has announced free electricity up to 125 units from 1st of August. This will start reflecting in the bill from July itself. In a social media post, Chief Minister Nitish Kumar said that it will benefit a total of 1 crore 67 lakh families in the state.

The state government has also decided to install solar power plants on rooftops of domestic consumers with their consent or at nearby public places in next 3 years to provide benefits. Moreover, under the Kutir Jyoti Yojana, the state government will bear the entire cost and provide appropriate support in installing solar power plants for extremely poor families.

**<><><>**

Enforcement Directorate (ED) conducts searches in connection with the Chhangur Baba religious conversion case. Search operations were conducted at 14 premises, 12 in Utraula, Balrampur in Uttar Pradesh and 2 in Mumbai.

**<><><>**

In Jammu & Kashmir, Shri Amarnath Ji Yatra has been temporarily halted due to bad weather conditions in most areas in both Kashmir and Jammu divisions. Official sources confirmed that in view of heavy rainfall along the Baltal and Pahalgam routes the authorities have decided to suspend Amarnath Ji Yatra for today. No Yatra convoy has been allowed to move from the Jammu Base camp towards Kashmir today.

**<><><>**

US President Donald Trump has said that the ongoing negotiations between India and the United States for a much-anticipated interim trade could be sealed soon.

Mr Trump said the talks are on track and the proposed deal could provide American companies greater access to the Indian market in line with the trade pact between the US and Indonesia.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**
**(SIGNATURE TUNE)**
**<><><>**

**DIWAKER DP-I 17.07.2025**

**PM BIHAR-WB VISIT**

Prime Minister Narendra Modi will visit Bihar and West Bengal tomorrow. During his visit to Bihar, the Prime Minister will lay the foundation stone, inaugurate and dedicate to the nation multiple development projects worth over seven thousand crore rupees in Motihari. These projects pertain to the Railways, Roads, Rural Development, Fisheries, Electronics, and Information Technology sectors. Mr. Modi will inaugurate a new Software Technology Parks of India (STPI) facility in Darbhanga and a state-of-the-art incubation facility of STPI in Patna. He will also flag off four new Amrit Bharat trains. Mr Modi will also release 400 crore rupees to around 61 thousand 500 Self-Help Groups in Bihar under the Deendayal Antyodaya Yojana-National Rural Livelihoods Mission.

On the same day, Prime Minister Modi will visit West Bengal, where he will lay the foundation stone, inaugurate, and dedicate to the nation multiple development projects worth over five thousand crore rupees, covering the Oil and Gas, Power, Road, and Rail sectors. He will also address a public gathering on the occasion. He will inaugurate two road overbridges (ROBs), constructed under the Setu Bharatam Programme, worth over 380 crore rupees, at Topsi and Pandabeswar in Paschim Bardhaman. These ROBs will improve connectivity and help prevent accidents at railway level crossings.

**<><>PALLAVI/1212 HRS**

**SJ MP-I 17.07.2025**

**ASHWINI- CSC DIWAS**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has announced that Artificial Intelligence training will be provided to ten lakh citizens in the country free of cost, and priority will be given to Village Level Entrepreneurs (VLEs). Mr. Vaishnaw made this announcement in an event - 'CSC Diwas' organised in New Delhi, celebrating 10 Years of Digital India. The event marked a decade of transformative digital empowerment across the nation.

**[(null) - 0815-ASHWANI VAISNAV - ]**

Highlighting the efforts and achievements of Common Service Centers (CSC) workers, Mr. Vaishnaw said that Village Level Entrepreneurs across the country have set a remarkable example by delivering the benefits of Digital India to every citizen. He added that CSC has reached nearly 90 percent of villages in the country. The Minister underlined that UPI payments have surpassed Visa transactions, which shows the world how a tea seller or a vegetable vendor could use digital payments in India. Mr. Vaishnaw also urged all VLEs to start offering IRCTC services to citizens.

NET/0711/HRS

**DIWAKAR::SUSHMA DP-I 17.07.2025**

**EARLY MAHA-NASHIK ACCIDENT**

In Maharashtra, seven persons including three women and one child were killed and two others seriously injured after a car collided with a motorcycle in Nashik district.

The accident took place late last night near a nursary on Nashik - Dindori road in the Nashik district. An Alto car, carrying seven people collided with two wheeler and both vehicles were found fallen in a small canal alongside the road, said the police officials who reached the spot immediately when they got accident information.

Police confirmed that the injured people were sent to Nashik district hospital for treatment immediately.

**BHAVANA GOKHALE, Mumbai, MAIL, 1105 HRS**

**DIWAKER DP-II 17.07.2025**

**REV. DAY BADMINTON - JAPAN OPEN**

In Japan Open Badminton, Indian pair of Chirag Shetty and Satwiksairaj Rankireddy lost to the Chinese pair of Wang Chang and Liang Weikeng 0-2 in Men's doubles pre-quarterfinals at Tokyo this morning. Meanwhile, in the Men's Singles pre-quarterfinal match, India's star shuttler Lakshya Sen suffered a 0-2 defeat at the hands of Japan's Kodai Naraoka.

Later in the day, India's Anupama Upadhyaya will lock horns with Chinese shuttler Wang Zhiyi in a bid to advance in the women's singles competition. Yesterday, Indian Olympic medalist PV Sindu faced a major setback as she was defeated by South Korea's Sim Yu-jin 21-15, 21-14.

**<><><>SANYUKTA/NET/1124**